

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 10 డిసెంబర్ 2025 పేజీలు 8

# మొదటి విడత ప్రచారానికి తెర




**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
పల్లె పోరు మొదటి విడత ప్రచారానికి మంగళవారం సాయంత్రం తో తెరపడింది. డిసెంబర్ 4 నుంచి మొదలైన ప్రచార కార్యక్రమం వాడవాడల్లో హోరెత్తింది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బి ఆర్ఎస్ , బిజెపి పార్టీలు పోటీ పడుతుండగా పలు గ్రామాల్లో వామపక్షాలు ప్రధాన పార్టీలకు గట్టి పోటీమిస్తున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీ రహిత ఎన్నికలు కావడంతో గెలిచిన అభ్యర్థులను తమ ఖాతాలో వేసుకునేం దుకు అధికార ప్రతిపక్ష పార్టీలు పోటీ పడుతున్నాయి. మరోవైపు అధికార యంత్రాంగం ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. బుధవారం సాయంత్రం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి గ్రామాలకు వెళ్లేందుకు సిబ్బంది సమాయాత్తమవుతున్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. పోలీసులతోపాటు అదనపు బలగాలను పంపిస్తున్నారు. మొదటి విడతలో నల్గొండ,చండూర్ డివిజన్లో గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీ రైతన్న జరుగుతుండడంతో మెజార్టీ స్థానాల్లో త్రిమిక పోటీ జరుగుతుంది. కొన్నిచోట్ల అధికార పార్టీ మద్దతిస్తున్న అభ్యర్థులకు రెబల్గా బరిలో ఉన్నారు. చివరి నిమిషం వరకు వారిని విరమింప చేసే ప్రయత్నం చేసినప్పటికీ అంటూ పోటీ లోనే ఉన్నారు. రెబల్ అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉండడంతో అధికార పార్టీ నుంచి మద్దతు పొందిన అభ్యర్థుల గెలుపు పై నీలి నీడలు కమ్ముకున్నాయి. మరోవైపు ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ మద్దతిస్తున్న అభ్యర్థులకు కూడా అక్కడక్కడ రెబల్ సమస్య తప్పడం లేదు. అయితే ఈసారి మొత్తం భారతీయ జనతా పార్టీ గ్రామపంచాయతీ ఎన్నికలు సత్తా చార్ట్ ఎందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎన్నికల ప్రచారానికి తెరపడడంతో ఎన్నికలు జరిగేందుకు గంటల సమయం మాత్రమే ఉంది. పంచాయతీ ఎన్నికలలో మద్యం, మాంసంతోపాటు నగదుకూడా ఓటర్లకుపంపిణీ చేస్తున్నారు. మద్యం లేకుండా ఎన్నికలు జరగవనే దుస్థితి నెలకొంది. అనేక ఏళ్ల క్రితం మద్యం తాగించడం అలవాటు కాగా నేడు మద్యంతో పాటు మాంసం కూడా పెద్ద ఎత్తున పంపిణీ చేస్తున్నారు. సర్పంచు నుండి వార్డు మెంబర్ వరకు ఓటర్లు మద్యానికి బానిసలుగా దిగజారి పోయారు. మద్యం మాంసంతో పాటు చేతికి నోటు అందితేనే ఓటు వేసే పరిస్థితి ఓటర్లు దిగజారిపోయారు. ఓటర్ల నీచమైన ఆలోచనకు అభ్యర్థులు తామేమి తక్కువ కాదని మద్యం ఇవ్వటం గ్యారంటీ కానీ అగువ సగ్గువా దొరికే నకిలీ మద్యం ఇచ్చి ఎన్నికల్లో ఓట్లు కొల్లగొట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ఎన్నికల పుణ్యమా అని నకిలీ మద్యం వచ్చి చేరుతుంది. భారీ ఎత్తున పంచాయతీ ఎన్నికలు నకిలీ మద్యం సరఫరా చేస్తున్నారు. నీ కవి లేకుంటే ఉమ్మడి జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఒక్కో డివిజన్లో మూడు రోజుల వ్యవధిలో పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం మొదటి దశ పోలింగ్ 11వ తేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నాం రెండు గంటల వరకు జరగనుంది. అదేరోజు ఫలితాలు కూడా వెలబడనున్నాయి.

# నిర్భయంగా ఓటు వేయాలి

**నిబంధన ఉల్లంఘిస్తే కేసులు**
**మూడు దశల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు**
**ఫ్లయింగ్ స్క్వాడ్, స్పెషల్ స్క్వాడ్స్ తో పర్యవేక్షణ**
**సమస్యాత్మక గ్రామాలపై నిఘా**
**సూర్య ప్రతినిధితో జిల్లా ఎస్పీ నరసింహ**



గామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా అభ్యర్థులు సహకరించాలని ఎవరు నిబంధనలు ఉల్లంఘించిన ఉపేక్షిం చేది లేదని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లం ఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు .గ్రామ పం చాయతీ ఎన్నికల కోసం బందోబస్తు ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. సున్ని తమైన గ్రామాలను గుర్తించి ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి మండలానికి ఒక సీఐ స్థాయి అధికారులను పెట్టామని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మంగళవారం సూర్యతో మాట్లాడారు . (వార్త 2వ పేజీలో)

# పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ భద్రత

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి
- పాత నేరస్థులు, రౌడీ షీటర్ బైండోవర్, కదలికలపై నిఘా
- ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి
- ఉల్లంఘిస్తే కేసులు తప్పవు.
- జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా, ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ వెల్లడించారు.జిల్లా పరిధిలో మూడు దశల్లో 869 గ్రామ పంచాయతీల్లో జరిగే ఎన్నికలకు జిల్లా యస్పి పర్యవేక్షణలో ఒక అడిషనల్ యస్పి, ఆరుగురు డియస్పిలు, 23 మంది సీఐలు, 84 మంది ఎస్.ఐ ల తో కలిపి 1680 మందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా 442 గ్రామ పంచాయతీలను సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రతీ పోలింగ్ స్టేషన్ పరిధిలో అదనపు బలగాలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్,రూట్ మొబైల్ పార్టీ అదనంగా పర్య వేక్షిస్తుంది. ఎలాంటి ఇబ్బంది లేదా సమస్య తలెత్తినా అక్కడ ికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే పాత నేర స్తులు,రౌడీషీటర్స్ కదలికలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ కార్యాచరణ రూపొందించి అన్ని కోణాల్లో దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా నేర చరిత్ర కలిగిన గత ఎన్నికల్లో కేసులలో గొడవల్లో ఉన్న పాత నేరస్తులు,రౌడీ షిటర్లను 1141 మంది ని బైండోవర్ చేసి మళ్లీ ఇతర నేరాలకు పాల్పడకుండా వారి కదలికలపై నిఘా ఉంచామని అన్నారు. ఎవరైనా బైండోవర్ ఉల్లంఘించి గొడవలకు గాని ఇతర అసాం ఘిక కార్యకలా పాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ఫోన్లు, (మిగతా వార్త 2వ పేజీలో)

సూర్య విలేకరులు కావలెను

నల్లగొండ జిల్లాలో
దేవరకొండ, దేవరకొండ రూరల్,
డిండి , వేములపల్లి,
మాడ్గులపల్లి, తిప్పర్తి
సూర్యాపేట జిల్లాలో
మోతే, కోదాడ రూరల్ డేట్లైన్లకు
విలేకర్లుగా పనిచేయుటకు ఆసక్తి
ఉన్నవారు ఈక్రింది ఫోన్ నంబర్కు
సంప్రదించగలరు

సంప్రదించవలసిన నెంబరు
దోసపాటి సత్యనారాయణ
ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌:** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. మంగళవారం నల్గొండ మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీకి అవసరమయ్యే ఏర్పాట్లను నల్లగొండ మండల కేంద్రంలోని ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అత్యంత బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, ఈ ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఉద్యోగి నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఎన్నికల సామాగ్రిని ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్యాలెట్ పంపిణీ, స్వీకరణ జరగాలన్నారు. ప్రతి బండిల్‌పై సీల్, సంతకాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌంటర్లు ఎన్నికల సామాగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను పరిశీలించారు. సామగ్రి పంపిణీ సమయంలో ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన సామాగ్రి సమయానికి అందించేందుకు ప్రత్యేక డెస్కులు ఏర్పాటు చేయాలన్నారు. బృందాలు వచ్చిన క్రమానుసారం రిజిస్ట్రేషన్ నుంచి మెటీరియల్ పంపిణీ వరకూ మార్గదర్శకాలు పాటించాలన్నారు. ఎక్కడ ఆలసత్వం, అయోమయం తలెత్తకుండా తగిన సూచిక బోర్డులు, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా భద్రత, సీసీ కెమెరా పర్యవేక్షణ, పోలింగ్ సిబ్బందికి త్రాగునీరు, విశ్రాంతి గదులు, వైద్య అత్యవసర సదుపాయాల లభ్యతపై అడిగి తెలుసుకున్నారు. జిల్లా పంచాయతీ అధి కారి వెంకయ్య, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, ఆర్డీవో అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, తహసిల్దార్. పరశురాం, ఎంపీడీవో యాకూబ్ నాయక్ లు కలెక్టర్ వెంట ఉన్నారు.

# బీఆర్ ఎస్ బలపర్చిన అభ్యర్థి శ్రీనివాస్ ప్రచారానికి అశేష స్పందన



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** సర్పంచ్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ నార్కెట్ పల్లి మండలం చెర్వుగట్టు లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి నడింపెల్లి శ్రీనివాస్ ప్రచారానికి విశేష స్పందన లభించింది. మంగళవారం ప్రచారానికి చివరి రోజు కావడంతో ఆయన అన్నీ వార్డుల్లో తిరిగి ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్ధించారు. అంతటా అయన ప్రచారానికి జనం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లా రమణ, బాలకృష?, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు దృష్ట్యా మద్యం దుకాణాలు బంద్

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్‌:**

గ్రామ పంచాయతీ ఎన్నికల సందరరేగా ప్రజాశాంతి భద్రతలు కాపాడటానికి మద్యం దుకాణాలు తాత్కాలికంగా మూసివేయాలని పోలీస్ , ఎక్సైజ్, ఆదాయ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం, ఎన్నికల పోలింగ్ మరియు కౌంటింగ్ సమయాలలో గ్రామ పంచాయతీల ఎన్నికలు ప్రశాంతంగా, స్వేఛగా, నిష్పాక్షికంగా జరిగేలా జిల్లా వ్యాప్తంగా సంబంధిత మండలాల్లోని బార్లు, రెస్టారెంట్లు, మరియు కల్లు దుకాణాలు క్రింది తెలిపిన విధంగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.

**దుకాణాల మూసివేత వివరాలు..**

ఫేజ్ 1 - 6 మండలాలు: (ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట, ఆత్మకూర్ (ఎం),బొమ్మలరామారం, తుర్కపల్లి మండలాల్లో తేది:09-12-2025 సాయంత్రం 5.00 గంటల నుండి పోలింగ్ మరియు కౌంటింగ్ ముగిసే వరకు (11-12-2025) మూసివేయాలన్నరు..ఫేజ్ %--%2- 5 మండలం పేర్లు ( భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ, రామన్నపేట) మండలాల్లో తేది: 12-12-2025 సాయంత్రం 5.00 గంటల నుండి పోలింగ్ మరియు కౌంటింగ్ ముగిసే వరకు (14-12-2025) మూసివేయాలన్నరు.ఫేజ్ - 3(చౌటుప్పల్, నారాయణపూర్, అడ్డగూడూర్, మోత్కూర్, గుండాల, మోటకొండూర్ 6 మండలాల్లో తేది: 15-12-2025 సాయంత్రం 5.00 గంటల నుండి పోలింగ్ మరియు కౌంటింగ్ ముగిసే వరకు (17-12-2025) మూసివేయాలన్నారుప్రజా శాంతి భద్రత కోసం ప్రతి ఒక్కరూ ఈ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసులు, ఆదాయ, ఎక్సైజ్ శాఖలు కఠినంగా పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు. చట్ట ఉల్లంఘన జరిగితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సర్పంచ్ స్థానాలకు 34 వార్డు స్థానాలకు 46 మంది అభ్యర్థుల ఉపసంహారణ

**మోత్కూర్, మేజర్ న్యూస్:**

మండలంలోని 10 గ్రామ పంచాయతీ స్థానాలకు 34 మంది,88 వార్డు స్థానాలకు 46 మంది పోటీ నుంచి ఉపసంహరించుకున్నారని ఎంపీడీవో బాలాజీ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. 10 సర్పంచ్ స్థానాలకు 39 మంది, 88 వార్డు స్థానాలకు 3 వార్డులు ఏకగ్రీవం అయ్యాయని, మిగతా 85 స్థానాలకు 205 మంది అభ్యర్థులు పోటీ లో ఉన్నారని తెలిపారు.

# పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ భద్రత

(మొదటి పేజీ తరువాయి)

ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంట ను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదని, ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు. పోలింగ కేంద్రాల సమీ పంలో 163 (బి.ఎన్.ఎస్.ఎస్) యాక్ట్ అమలులో ఉం టుంది కావున 4 గురు కంటే ఎక్కువగా గుంపులు గుంపులు గా ఉండకూడదని అన్నారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రా లలో గానీ, పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు,మద్యం ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి సమాచారం అందజేయాలని కోరారు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కావున పోలింగ్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం కుంభం వెంకట్ పాపిరెడ్డి

**వలిగొండ, మేజర్ న్యూస్‌:**



బిజెపి పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ వలిగొండ సర్పంచ్ అభ్యర్థి కుంభం వెంకట్ పాపిరెడ్డి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు అంతేకాకుండా గతంలో మా తండ్రి కుంభం రమణారెడ్డి 40 సంవత్సరాలు సర్పంచ్ గా చేసి వలిగొండ గ్రామానికి ఎంతో అభివృద్ధి చేశారని ఈరోజు ఆయనని గుర్తు చేసుకొని వలిగొండ గ్రామ ప్రజలు నన్ను గెలిపించాలని కోరారు మేము చేసిన సేవలను గుర్తించాలని గ్రామంలో బస్టాండుకు హైస్కూల్ కు సబ్ స్టేషన్ కు మా సొంత స్థలాన్ని ఆరోజు గ్రామ అభివృద్ధి కోసం ఇవ్వడం జరిగిందని అదేవిధంగా గ్రామం కోసం మేము సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామని గ్రామం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఈసందరరేగా అన్నారు వలిగొండ గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ దౌర్జన్యాలు

## మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్‌: యాదగిరిగుట్ట మండలం బాహుపేటలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ గొంగిడి సునితామహేందర్ రెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ దౌం ్జన్యాలు పెరిగిపోతున్నాయి.పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు వ్యతిరేకంగా ఓట్లు వేస్తారని అర్ధమై బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను బెధిరిస్తూ, జైలు పాలు చేస్తామని, కోర్టుల చుట్టు తిపిస్తామని బెధిరింపులకు పాల్పడుతున్నారు.బాహూపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కవిడే మహేందర్‌ను గతవారం రోజులుగాపార్టీ మారాలని ఒత్తిడి తీసుకువస్తు న్నారు. ఆయన వెనకాల ఇద్దరు పోలీసులను పెట్టారు. అంతేకాకుండా సర్చ్ వారెంట్ లేకుండా ఇంట్లోకి వెళ్లి మహిళలను పోలీసులు ఇబ్బందులు పెడుతున్నారు. అధికార పార్టీ చెప్పినట్లు బీఆర్ఎస్ అభ్యర్థులపై పోలీసులు వ్యవహారిస్తే ఎలక్షన్ కమిషన్ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులతో కలిసి ఇబ్బందులు పెడుతున్నారని, వారందరిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారి అయినా జిల్లా కలెక్టర్ ను కోరుతున్నాం.

# భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిక



**మునగాల,మేజర్ న్యూస్:** మునగాల మండల కేంద్రానికి చెందిన రజక సంఘం నాయకులు తంగెళ్ల పాపారావు ఆధ్వర్యంలో మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన పలు రజక కుటుంబాల సభ్యులు. జరగబోవు గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్న నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పాపారావు తెలిపారు అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందరరేగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, తంగెళ్ల గోవిందు, కుక్కడుపు లక్ష్మయ్య, పసుపులేటి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోలీసులకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్:** ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని కొండమల్లేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, ఎస్సై అజ్మీర రమేష్ సూచించారు. సోమవారం రాత్రి చింతకుంట్ల, కొర్ర తండా, చింతచెట్టుతండా లలో, మంగళవారం రాత్రి గుమ్మడవెల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ కవాతు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయా గ్రామాలలో ఎన్నికల నిర్వహణ ఎన్నికల నియమావళి పై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల నియమాలని అనుసరించి ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా సాగే విధంగా ప్రతి ఒక్క ఓటరు ఇటు పోలీసులకు, అటు ఎన్నికల సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎన్నికలవేళ ఎవరైనా గొడవలకు ఘర్షణలకు పాల్పడితే శిక్షలు కఠినంగా ఉంటాయని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు అవగాహన పరుచుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకమైన మెసేజ్లు గాని, ఎవరినైనా కించపరిచే విధంగా పోస్టులు గాని చేయరాదని ఎన్నికల గ్రూప్ అడ్మిన్ లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, గుంపులు గుంపులుగా తిరగరాదని, వార్డు సర్పంచులకు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు చట్టం లోబడి వ్యవహరించాలని, చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచు, వార్డు స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆయా పార్టీల నాయకులు, స్థానికులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి బొర్ర రమేష్



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని రాయరావుపేట గ్రామ స్వతంత్ర సర్పంచి అభ్యర్థి బొర్ర రమేష్ గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు.మంగళవారంఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామాన్ని సందర్శించిన ఆయనకు గ్రామస్థుల నుండి విశేష స్పందన,ఆదరణ లభిస్తున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తానన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసిన బొర్ర రమేష్ గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం అని తాజా మాజీ సర్పంచిగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి మరొక్కసారి అవకాశమిస్తే మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనకు మద్దతుదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎపిఎం నరసింహ్మా, సీసీలు రమేష్, నరసింహ్మ గౌడ్ మాట్లాడుతూదివ్యాంగుల హక్కులు, గౌరవం, సమానత్వం సామాజిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలైన నెలసరి పింఛన్లు, సహాయక పరికరాలు, కృత్రిమ అవయవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, స్వయం ఉపాధి రుణాలు, ప్రత్యేక విద్యా సదుపాయాలు వంటి కార్యక్రమాలు ద్వారా లబ్ధిపొందుతున్నారన్నారు. దివ్యాంగులు ప్రతిభ, కష్టపడి పనిచేయగల శక్తి, సంకల్పబలం ద్వారా సమాజంలో అనేక రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. వికలాంగులకు స్కూటీ లు, లాప్ టాప్స్-స్మార్ట్ ఫోన్స్-బ్యాటరి ట్రై సైకల్- మిని ట్రేడింగ్ ఆటో-హైబ్రిడ్ వీల్ చైర్-మొదలగు వాటి ప్రతిపాదన వికలాంగులకు ఆర్థిక పునరావాసం కొంకు లోన్స్ మంజూరు చేయడం అదే విధంగా వికలాంగులను పెళ్లి చేసుకున్న వారికి ఆవార్డు కింద ఆర్థిక సహాయం, యుడిఐడి కార్డుల పంపిణీ తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సమావేశంలో స్పష్టం చేశారు.చింతపల్లి మండల కేంద్రంలో ఆటల పోటీలు నిర్వహించామని, విజేతలుగా నిలిచిన వారికి సన్మానించి బహుమతులు అందజేశామని, దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామని సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల దివ్యాంగుల అధ్యక్షుడుహనుమంతుల వెంకటేష్,ఎం ఎస్ అధ్యక్షురాలు మమత ఫిజియోథెరఫిస్ట్ డాక్టర్ సంధ్యారాణి, రాజశేఖర్, విజయ, నాగమ్మ, అకౌంటెంట్ హైమావతి, కంప్యూటర్ ఆపరేటర్ వనజ, సిబిఆర్ వర్కర్ తిరుపతమ్మ,యాక్టివిటీస్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించండి



**రామన్నపేట, మేజర్ న్యూస్:** ఒక్కసారి అవకాశం ఇచ్చి గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించి గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని బిజెపి,బీఆర్ఎస్ బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం గ్రామంలో ఇంటింటికి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈనెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి భారీ మెజారితే గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేస్తానని, సేవ చేసే అవకాశాన్ని తన కల్పించాలని ప్రజలకు విన్నపించారు. గ్రామంలోని యువతకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి తనను భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. మీ గ్రామ బిడ్డగా సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పున్న వెంకటేష్, ఏళ్ల సంజీవ రెడ్డి, రాపోలు స్వామి, గంజి శ్రీనివాస్, పున్న దశరత, రాపోలు విశ్వనాథం, అప్పం వెంకటేష్, పగుడాల లక్ష్మి, సింగం నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యం



**ఆత్మకూర్ (ఎం), మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సర్వేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది కాబట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తనే గ్రామం అభివృద్ధి జరుగుతుందని అన్నారు ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు ఎస్సీ కాలనీలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంద్రమ్మ ఇండ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఎస్సీ కాలనీలో ఎస్సీలకు కమ్యూనిటీ హాలు బీసీలకు బీసీ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తానని ఎస్సీ కాలనీ పై ప్రత్యేక శ్రద్ధతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు స్మశాన వాటికకు సంబంధించి స్థానాల గదులు నూతన పెన్షన్లు తదితరు అభివృద్ధి కార్యక్రమాలను నా వంతుగా అహర్నిశలు కృషి చేస్తూ అభివృద్ధి చేస్తానని అన్నారు సర్వే పల్లి గ్రామ ఓటర్లు కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు గ్రామ అభివృద్ధి కోసం నిస్వార్ధంగా సేవ చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు ఏషబోయిన రవి మల్లెల సిద్ధులు దంతూరి విజయ్ మచ్చ నంసింహ సుదర్శన్ రెడ్డి భూపాల్ రెడ్డి అశోక్ రెడ్డి దశరథ మహేష్ పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తా



**మునుగోడు,మేజర్ న్యూస్:** మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తా ఆశీర్వదించండి అని కల్వలపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కన్నెబోయిన లింగమ్మ ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం ఆమె గ్రామంలో తన ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గుర్తు ఉంగరం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, మంచినీటి ట్యాంకుల నిర్మాణం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఊరికి ఊరికి మధ్యన బీటీ రోడ్ల నిర్మాణం,నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం కృషి చేసి అర్హులందరికీ పెన్షన్లను అందిస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నారు. గ్రామ పంచాయితీలో మీసేవ కేంద్రం ఏర్పాటు,ప్రతి ఇంటికి సీసీ రోడ్డు వేసేందుకు కృషి చేస్తున్నారు.గ్రామ పంచాయతి కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు చెరువులోకి నీళ్లు తెచ్చే బాధ్యత అని పేర్కొన్నారు.లింగమ్మ గెలవాలి గ్రామం ఎదగాలి అంటూ మహిళలు, యువత, వృద్ధులు నినాదాలు చేస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ప్రచా ర కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి తనయుడు కన్నెబోయిన శంకర్ యాదవ్, వంటపాక శ్రీశైలం, కొత్త శంకర్, పగిళ్ల లింగస్వామి, కొండ శంకర్, బొడ్డు లింగయ్య, కోరే నరసింహ, పగిళ్ల కాశయ్య, పగిళ్ల సైదులు, పగిళ్ల నాగరాజుపాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో జైవీర్ రెడ్డి

**హాలియా, మేజర్ న్యూస్:**



నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అనుముల మండలంలో హజారిగూడెం గ్రామపంచాయతీ నందు సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిర్వహించారు. గ్రామానికి వికలాంగు వితంతు వృద్ధాప్య పెన్షన్లు,కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్,మహిళల ఉచిత బస్సు పథకం,వడ్డీ లేని రుణాలు గ్రామానికి కావాల్సిన అన్ని అభివృద్ధి కార్యక్రమాల సవివరంగా వర్ణించిన స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మన గ్రామానికి ఏ అవసరం ఉన్న నేను ఉన్నానని ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి

**మునగాల,మేజర్ న్యూస్:** సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి అని మునగాల మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మద్దతుగా గ్రామాల్లో ప్రచారం మంగళవారం నిర్వహించిన, నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ బ్యాలెట్ నమూనాను చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓటు అభ్యర్థించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే పల్లె ప్రగతి సాధ్యమవుతుందని గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను వార్డు నెంబర్లను గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చునని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా వొడిదుడుకులను ఎదుర్కొంటూనే అభివృద్ధి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, పేదలకు ఇందిరమ్మ



ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్, కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు, రైతులకు పరోక్ష సహాయం వంటి ఎన్నో ప్రజా ఉపయోగ పనులను తాము అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని సర్పంచ్ అభ్యర్థి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ అన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**కోదాద, మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన దీరవనిత సోనియా గాంధీ అని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. సోనియాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాజకీయాలలో సోనియాగాంధీ కీలక పాత్ర పోషించారని ఎన్నో సవాళ్లను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని ఆమె సేవలను కొనియాడారు. దేశ ప్రధానిగా రెండుసార్లు అవకాశం వచ్చినప్పటికీ పదవిని త్యాగం చేసిన మహనీయురాలని అన్నారు. సోనియాగాంధీ చొరవతోటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని, తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, మునావర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, చింతలపాటి శ్రీను, పాలూరి సత్యనారాయణ, గంధం యాదగిరి, షఫీ, కట్టే బోయిన శ్రీను, సూర్యనారాయణ,అజీమ్, రమేష్, రవి నాయక్ మదర్, బాజన్, షమ్మీ,గంధం పాండు, పాలూరి సత్యనారాయణ, సైదిబాబు,ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**ఆలేరు,మేజర్ న్యూస్:**తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ 78వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలేరు ఇందిరా కాంగ్రెస్ భవనం నందు జన్మదిన వేడుకలను అట్టహాసంగా,మహోత్సవంలా నిర్వహించడం జరిగింది.పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభ తీసుకొచ్చారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి హాజరై సోనియా గాంధీ సేవలను, తెలంగాణ ఉద్యమంలో ఆమె పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. అనంతరం కేక్ కటింగ్ చేసి ఆమె దీర్ఘాయుష్షు,ఆరోగ్య సుభిక్షత కోసం ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఎజాస్,జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ,పార్టీ నాయకులు కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి ,ఎంఎస్.విజయ్ కుమార్,ఎగ్గిడి మల్లయ్య,నీలం వెంకటస్వామి,సత్యం, ముదిగొండ శ్రీకాంత్,మల్లెల శ్రీకాంత్,చింతకింది మురళి,ఎగ్గిడి శ్రీశైలం,అంగిడి ఆంజనేయులు,వట్టిపల్లి శ్రీనివాస్,జట్ట సిద్దులు,బీజనీ భాస్కర్,ఎండి.సలీం,ఆలేటి పాండు,మోతె వెంకటేష్,పాము శివ,తిరుపతి,కుమార్,గౌస్,సాయిరాం,సాయి, శివ, కంసాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గడ్డిపల్లి గ్రామ సర్పంచిగా ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మేకల స్రవంతి శోభన్ బాబు అన్నారు. మంగళవారం వారు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ గడ్డిపల్లి, ఎర్రకుంట, రాఘవాపురం లో డ్రైనేజీ సమస్య ను పరిష్కరిస్తానని, గడ్డిపల్లి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం చేపడతామని, గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, ప్రతి స్తంభానికి వీధి దీపాలు వెలిగిస్తామని, యువకుల కొరకు పబ్లిక్ జిమ్ ఏర్పాటు చేస్తామని, గ్రంథాలయం నిర్మాణం, దోమల సమస్య పరిష్కారం కొరకు బ్లోర్ తో దోమల మందు పిచికారి చేయిస్తామని వారన్నారు. గ్రామంలో సమస్యలను గ్రామ ప్రజల సూచన మేరకు పరిష్కరిస్తూ గడ్డిపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తామని వారన్నారు. ప్రజలందరూ మీ యొక్క అమూల్యమైన ఓటును రెండవ నెంబర్ కత్తెర గుర్తుపై వేసి గెలిపించాలని వారు ప్రజలను కోరినారు.

## విద్యార్థులకు పలకల పంపిణీ



**ఆలేరు, మేజర్ న్యూస్:**సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలేరు పట్టణ కేంద్రంలోని రెండో వార్డు లోని బుడగ జంగాల కాలనీలో అంగన్వాడి స్కూల్ లో వానరాశి మార్క్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు విద్యార్థులకు పలకలను పంపిణీ చేసి పిల్లల అందరికీ స్వీట్లు ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు టౌన్ అధ్యక్షుడు ఎంఏ.ఎజాస్,కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి,నీలం వెంకటస్వామి,ఎగ్గిడి శ్రీశైలం,మోతె మల్లయ్య,మోతె వెంకటేష్,కంసాని మహేష్,మోతె దావీద్,వానరాశి మత్తయ్య,మోతె తిరుపతి, అంగన్వాడి టీచర్ ఝాన్సీ,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**మునగాల,మేజర్ న్యూస్:** మునగాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ మంగళవారం సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లను పంచిపెట్టి ఘనంగా నిర్వహించి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సోనియా గాంధీ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు నెంబర్లు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి

**సూర్యాపేట రూరల్, మేజర్ న్యూస్:**



సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది.వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం నమ్మకం ఆత్మవిశ్వాసం ఏర్పడిందన్నారు.రూ.304 కోట్ల వడ్డీ లేని రుణాలు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదేవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి. సూర్యాపేట మండలంలోని కెటి అన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కురెళ్ళి శరభాచారి మద్దతుగా గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఎస్ రెడ్డి



**చండూరు, మేజర్ న్యూస్:** మండలం పుల్లెంల గ్రామానికి చెందిన పీఏసీఎస్ మాజీ చైర్మన్, టీఎన్ఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు,టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి ప్రస్తుత బీఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గ ముఖ్యనేత బొబ్బల శ్రీనివాస్ రెడ్డి(బీఎస్ రెడ్డి) సోమవారం రాత్రి గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోచేరారు. ఎమ్మెల్యే స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఎస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల కు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేస్తున్న పనులు స్ఫూర్తినిచ్చాయని అందుకే ఆయనతో కలిసి ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వామి అవ్వాలని కాంగ్రెస్ లో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బాటలో పయనిస్తూ ప్రజలకు పార్టీకి సేవ చేస్తానని వెల్లడించారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**కనగల్, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎన్ని కల సామాగ్రిని బ్యాలెట్ పేపర్లను పోలింగ్ బాక్సును పరిశీలించారు, సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఆమె సందర్శించి అక్కడ కావాల్సిన పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లు అని తెలుసుకున్నారు. సామాగ్రిని పోలింగ్ కేంద్రాల వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ఓటర్ జాబితా సరిగ్గా ఉన్నాయో లేదు తెలుసుకొని తనిఖీ చేసుకోవాలన్నారు. బాలిక పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. బ్యాలెట్ బాక్స్ లో అన్ని ఓపెనింగ్ అవుతున్నాయో లేదో చెక్ చేసుకోవాలని డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ ఏర్పాటు మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాటు చేయాలని వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని చివరిగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు ముందుగా బస్సు పంపిం చాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటల విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయలని పేర్కొన్నారు. త్రాగునీరు, మూత్ర శాలలు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు వచ్చిపోయే దారులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసు కోవాలన్నారు.. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్‌రెడ్డి, తాసిల్దార్‌పద్మ, ఎంపీడీవో వేదరక్షిత,ఎంఈఓ పద్మ ఉన్నారు.

## చల్మెడలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని చల్మెడ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను వేమిరెడ్డి బ్రదర్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ అని గుర్తు చేశారు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. అనంతరం వేమిరెడ్డి బ్రదర్స్ స్వీట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో చల్మెడ కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**మోత్కూర్, మేజర్ న్యూస్:** ఎఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం ను పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మోత్కూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏపీఐడిసి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మీ నర్సింహారెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుగుల నర్సింహ యాదవ్,అవిశెట్టి అవిలిమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మహిళ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షురాలు ముద్ద%శీ% జయశ్రీ, అన్నెపు పద్మ,పల్లపు సమ్మయ్య,సోషల్ మీడియా కన్వీనర్ పాలోజు శేఖర చారి,మాజీ కౌన్సిలర్ లు పురుగుల వెంకన్న,బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, గనగాని నర్సింహ,కారుపోతుల శ్రీను,లెంకల వేణు,యూత్ కాంగ్రెస్ నాయకులు సుంకిశాల అనిల్,బండారు వెంకట్ రెడ్డి , జనార్దన్,మెంట నాగేష్, కె శ్రీరాములు, కొండ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే పల్లెల ప్రగతి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో పల్లెలు ప్రగతిలో పరుగులు పెట్టాయని మిర్యాలగూడ నియోజవర్గం పల్లి మండలంతోపుచర్లగ్రామపంచాయతీ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నన్నేబోయిన పార్వతమ్మ రమేష్ యాదవ్ అన్నారు. మంగళవారం గ్రామంలోని వివిధ వార్డులలో తన మద్దతు దారులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లా డుతూతెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన లో తోపుచర్ల గ్రామంలో వీధి వీధికి సిసి రోడ్లు ,పల్లె ప్రకృతి వనం, క్రీడా మైదానం, స్మశానవాటిక నిర్మాణం,, నల్లాల ద్వారా ఇంటింటికి పరిశుభ్ర మైన త్రాగునీటిని అందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా గ్రామానికి పల్లె దవాఖాన లిఫ్టులు మంజూరు కావడం జరిగిందిన్నా రు.కాంగ్రెస్ పాలనలో రైతులు యూరియా కట్ట కోసం నెలల తరబడి తిరగాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. తిరిగి పల్లెలు ప్రగతి వైపు ప్రయాణించాలంటే బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గ్రామ ప్రజలు ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు వార్డు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలో గోల్డ్ మెడల్



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం నాడు నిర్వహించిన జాతీయస్థాయి ఆన్లైన్ కరాటే పోటీలలో ప్రతిభ చూపి ఎస్ కె.సన ప్రథమ స్థానంలో గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం ఎం. కావ్య, ఎస్ కె. హస్మత్ ద్వితీయ స్థానంలో సిల్వర్ మెడల్స్ ప్రశంసా పత్రాలను పొందిన సందర్భంగా విద్యార్థులను, కరాటే శిక్షకులు సహదేవ్ సెవెంత్ డాన్ లను మంగళవారం నాడు పాఠశాలలో కోదాడ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్, అభినందనలు తెలియజేసినారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి చంద్రారెడ్డిని గెలిపించండి



**చిట్యాల,మేజర్ న్యూస్:** వెలిమినేడు లో సర్పంచ్ గా బొంతల చంద్రారెడ్డి గెలుపు, గ్రామ అభివృద్ధికి మలుపు అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో మంగళవారం నాడు సిపిఎం బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బొంతల చంద్రారెడ్డి వారి తరుపున పోటీ చేస్తున్న వార్డు మెంబర్ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో వారు పాల్గొని, మాట్లాడారు.రెండు పర్యాయాలు సర్పంచ్ గా,యం పి టి సి మెంబర్ గా పని చేసిన పేదల పక్షపాతి చంద్రారెడ్డి కి ప్రజల అండదండలు ఉన్నాయని అన్నారు. గ్రామ సమస్యల పై పూర్తి అవగాహన ఉండి,అందరి తలలో నాలుక లా ఉన్న చంద్రారెడ్డి గెలుపు ఖాయమని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, జిట్ట సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను,నెలికంటి నర్సింహా, పంది నరేష్, మామిడి రాములు,అరూరి శంభయ్య, దేశబోయిన నర్సింహా నాతి కిరణ్,మేడి యాదయ్య,ఇంజమూరి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ పాలనలోనే గ్రామాలు సమగ్ర అభివృద్ధి చందుతాయని మిర్యాలగూడ నియోజవర్గం మాడుగుల పల్లి మండలం తోపుచర్ల గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నన్నేబోయిన పార్వతి లింగయ్య యాదవ్ అన్నారు.మంగళవారంగ్రామంలోని పలువార్డులలో తన మద్దతు దారులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనేపల్లెల లోప్రగతిసాధ్యమవుతుందని మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అధికార కాంగ్రెస్ అభ్యర్థి నైన తనను గెలిస్తే గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని ఆమె అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంద న్నారు. గ్రామప్రజలుఆలోచించికత్తెర గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఆమె కోరారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా...



**రాజాపేట, మేజర్ న్యూస్:** ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చల్లూరు సర్పంచ్ అభ్యర్థి భీమ గాని రూప బాల్ నరసయ్య గౌడ్ అన్నారు. మంగళవారం చల్లూరు లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తే గ్రామ అభివృద్ధి తో పాటు ప్రజల సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. గ్రామంలోని 10 వార్డుల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు పలు హామీలు ఇచ్చారు, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్, సీసీ కెమెరాలు, పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తానని హామీ ఇస్తూ ఆశీర్వదించాలని, తన ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి మండల అధ్యక్షుడు బొంత సుధాకర్, మాజీ సర్పంచ్ బర్త్ డే ఎల్లయ్య, గంగు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బార్ కౌన్సిల్ ఎన్నికల బరిలో సాముల రామిరెడ్డి



**హుజూర్ నగర్, మేజర్ న్యూస్:** బార్ కౌన్సిల్ ఎన్నికల్లో కౌన్సిల్ సభ్యుడిగా హుజూర్నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి ఎన్నికల బరిలో నిలవనున్నారు. న్యాయవాద వృత్తి అనంతరం హుజూర్నగర్ బార్ అసోసియేషన్ లో సభ్యుడిగా వృత్తిని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదుగుతూ గత రెండు దశాబ్దాలుగా హుజూర్నగర్ నియోజకవర్గంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగుతూ చరిత్ర కలిగిన హుజూర్నగర్ పాత కోర్టు ప్రాంగణాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మూడు కోట్ల పైచిలుకు నిధులతో కోర్టు సముదాయాన్ని నిర్మింపజేసి కేవలం మునిసబు (జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్) కోర్టు మాత్రమే ఉన్న కోర్టును అదనపు మునిసబు కోర్టు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, జిల్లా అదనపు కోర్టుతోపాటు మరో రెండు అదనపు జూనియర్ సివిల్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు అవిశ్రాంత కృషిచేసి జూనియర్ , సీనియర్ న్యాయవాదులకు వ్యక్తిగత , వృత్తిపరమైన సమస్యలలో నేనున్నానంటూ సహాయ సహకారాలు అన్ని రకాలుగా అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ న్యాయవాదుల సమస్యలతో పాటు సామాజిక బాధ్యతగా సహాయం చేయమని వచ్చిన అభాగ్యులకు నేనున్నానంటూ ఇతోదికంగా సహకారాలు అంది స్తూ , కలియుగ దైవం తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యుడుగా ఎంతో మంది భక్తులకు సేవలందించి మన్ననలు పొందిన, తన స్వగ్రామమైన హుజూర్నగర్ నియోజకవర్గంలోని అమరవరంలో తన కుటుంబ సభ్యులు ప్రజా ప్రతినిధులుగా సేవలు అందించే క్రమంలో నేను సహితం అంటూ గ్రామ ప్రజల అవసరాలను తీరుస్తూ గల్లి నుంచి ఢిల్లీ దాకా ఉన్నత పదవులలో ఉన్న అందరి ప్రశంసలు పొందుతూ ముందుకు సాగుతున్న తరుణంలో తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలు రావడంతో రాష్ట్ర స్థాయిలో ఉన్న న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు భూమిక పోషించేందుకు బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సభ్యుడుగా నామినేషన్ వేయనున్నారు.హుజూర్నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నో అభివృద్ధి పనులు చేసిన రామిరెడ్డి రాష్ట్ర బార్ కౌన్సిల్కు ఎన్నికైతే న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు పాత్ర పోషిస్తాడని , తన విజయానికి అందరూ మద్దతు ప్రకటించాలని కోరుకుందాం.

## కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరిక



**మునగాల,మేజర్ న్యూస్ :** మునగాల మండల పరిధిలోని విజయ రాఘవపురం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు గోదేశి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ వార్డు సభ్యులు బోళ్ళ చిన్న వీరయ్య,తో పాటు బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి పది కుటుంబాల ను కండువా తప్పి కాంగ్రెస్ పార్టీలో కి మంగళవారం చేర్చుకున్న మండల పార్టీ అధ్యక్షులు కొప్పల జైపాల్ రెడ్డి, ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేసే సంక్షేమ పనులకు ఆకర్షులై పార్టీలో చేరుతారని అన్నారు, ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్, సుంకరి పిచ్చయ్య,బత్తిని లక్ష్మీనారాయణ ఉడుముల రాజబాబు,పస్తం నగేష్ పలువురు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**అడవిదేవులపల్లి మేజర్ న్యూస్:**సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకోసం అడవిదేవులపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ప్రచారంలో పాల్గొన్నారు. అడవిదేవులపల్లి మండలం లోని పలు గ్రామపంచాయతీ లలో సర్పంచ్ అభ్యర్థులతో మాట్లాడి ప్రతి ఒక్కరు భారీ మెజారిటీ తో గెలవాలన్నారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గడప గడపకు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తమ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే, రైతు ప్రభుత్వం దేశంలో ఎన్నడూ లేని విధంగా రెండు లక్షల రుణ మాఫీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అందుకే ప్రతీ పేద వాడికి సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మహిళా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం అందుకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సప్సిడీ, ఇందిరమ్మ చీరలు పంపిణీ, వడ్డీ లేని రుణాలు ఎలా అనేక సంక్షేమాలు తీసుకోచ్చింది అని అన్నారు.కావున ప్రతిఒక్కరం



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకొని ప్రజా ప్రభుత్వానికి బహుమతిగా ఇవ్వాలని కోరారు.. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామం అభివృద్ధి



**అనంతగిరి మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థినీ బొట్టు నాగేంద్రమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం రెండేళ్లలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని,పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తే భవిష్యత్ లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని అన్నారు. రాజకీయ,సామాజిక సమీకరణాల్లో భాగంగా అవకాశం దక్కని ఆశావాహులు ఎవరు కూడా నిరాశపడవద్దని. రాబోయే రోజుల్లో వారికి మంచి అవకాశాలు లభిస్తాయని భరోసా ఇచ్చారు.పార్టీ గెలుపు కోసం కష్టపడిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని,సముచిత స్థానం కల్పిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వేనెపల్లి వెంకటేశ్వరరావు,వేనేపల్లి చిన్న వెంకటేశ్వరరావు,గ్రామ శాఖ అధ్యక్షులు నకరికంటి సత్యానందం,కాంగ్రెస్ సీనియర్ నాయకులుమాజీ ఎంపీటీసీలు ఈదుల కృష్ణయ్య,కొంద్రు బాబు,దిరిశనపు దావీదు న్యాయవాది,గాదం లింగయ్య,నకరికంటి పున్నయ్య,చిన్నం బాబు,కొత్తపల్లి బాబు, మాదాస్ పిచ్చయ్య,గాద వెంకన్న,మాదాసు వెంకటేశ్వర్లు,గురజాల శాంతయ్య,కోంద్రు కృష్ణయ్య పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం
## - ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న




**తిరుమలగిరి, మేజర్ న్యూస్:**-తిరుమలగిరి మండలంలో బండ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రచారం జోరుగా సాగింది.బండ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొండా గణేష్ యాదవ్ భారీ డప్పు చప్పులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా గాయకుడు డాక్టర్ ఏపూరి సోమన్న ఈ ప్రచారంలో పాల్గొని గడపగడప తిరుగుతూ ఓటు అభ్యర్థించారు.గణేష్ యాదవ్ యువకుడు ఉత్సాహవంతుడు,ఉద్యమ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి అని, గ్రామ ప్రజలు ఆదరిస్తే భారీ మెజార్టీతో గెలిచి గ్రామాభివృద్ధికి కృషి చేస్తాడని ఏపూరి సోమన్న నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి,వంగాల దానయ్య,మార్కెట్ డైరెక్టర్ రాపాక సోమేష్,నర్సింహ,గూడ నాగరాజు తదితరులు ఉన్నారు.

## గెలిపిస్తే గూడపూర్ అభివృద్ధికి కృషిచేస్తా



**మునుగోడు,మేజర్ న్యూస్:** మీరు ఆశీర్వదించి గెలిపిస్తే గూడపూర్ అభివృద్ధికి మలుపు తిరుగుతుందని గూడపూర్ మిత్రపక్షాల సర్పంచ్ అభ్యర్థి నన్నూరి భూపతిరెడ్డి అన్నారు.మంగళవారం ఆయన తన ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి గ్రామంలో గ్రామంలోని ప్రధాన వీధులు తిరుగుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ మద్దతు కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తన గుర్తు ఉంగరం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గూడపూర్ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అన్నారు.గ్రామంలో మిగిలినపోయిన రోడ్లు, స్ట్రీట్ లైట్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వస్తానన్నారు. రైతులు, మహిళలు, యువత మరియు వృద్ధులు అందరికీ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తాననీ హామీ ఇచ్చారు. మీ ఒక్క ఓటు గూడపూర్ అభివృద్ధికి మరింత బలం అని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక యువజన సంఘాలు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో నీటి సమస్యను పరిష్కరిస్తా

తిరుమలగిరి మేజర్ న్యూస్:- సర్పంచ్ గా గెలిపిస్తే తండాలో నెలకొన్న నీటి సమస్యలను పరిష్కరిస్తానని చింతలకుంట తండాలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి సోడా సోమ నర్సయ్య అన్నారు. మంగళవారం చివరి రోజు సందర్భంగా ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు.గ్రామంలో సాగునీటి సమస్యలు ఎస్సారెస్పీ కెనాల్ నుండి మోటర్ పైపులైన్ వేసి పరిష్కరించినట్లు, భవిష్యత్తులో గ్రామంలో మంచినీటి కొరత ఉండకుండా ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు ఓటును కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమణి యాదగిరి, లకుపతి నాయక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి



**సూర్యాపేట రూరల్, మేజర్ న్యూస్:**సూర్యాపేట మండలంలోని ఏర్కారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కుంటిగోర్ల శ్రీనివాస్ యాదవ్ మద్దతుగా గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి బ్యాలెట్ నమూనాను చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓటు అభ్యర్థించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూకాంగ్రెస్ తోనే పల్లె ప్రగతి సాధ్యమవుతుందని గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చునని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా వొడిదుడుకులను ఎదుర్కొంటూనే అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్, కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు, రైతులకు పరోక్ష సహాయం వంటి ఎన్నో ప్రజా ఉపయోగ పనులను తాము అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని అన్నారు.

# సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తాటిపాము గ్రామ ప్రజలు నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని తాటిపాముల గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోయపల్లి కిష్టయ్య ( కిషన్) అన్నారు. మంగళవారం ప్రచారం చివరి రోజు కావడంతో కాంగ్రెస్ కార్యకర్తలుతో భారీగా ర్యాలీ తో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి కిషన్ మాట్లాడుతూ గల్లి గల్లికి సిసి రోడ్ల నిర్మాణం,వస్తా కొండూర్ వెళ్లే దారిలో వాగుపై బ్రిడ్జి నిర్మాణం, చెక్ డాం కోసం సాగుతున్న పనులు, విద్యుత్ సబ్ స్టేషన్ నుండి గ్రామానికి ప్రత్యేక లైన్ ఏర్పాటు,జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలకు ఒక్కొక్క కోటి రూపాయల నిధులు మంజూరు,కొత్తపెల్లి, చిర్రగూడూరు, సీతారాం కుంట వైపు వెళ్లే రాదాలను మెటల్ రోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరు లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా జానకిపురం వెళ్లే దారి సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభం చేసి,దేవాదుల కాలువల ద్వారా చెరువులోకి నీళ్లు మంత్రి సహకారంతో తెప్పిస్తాం. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే రైతులకు వెంటనే ఇప్పిస్తాం అని అన్నారు. గ్రామ ప్రజలు నన్ను సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిచేసి చూపిస్తానని అన్నారు. ప్రజలు సర్పంచ్ గా ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇంతకు ముందే గ్రామంలో గల్లి గల్లి కి సీసీ రోడ్లు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్మించామని, అంతేకాకుండా వస్తా కొండూరు వెళ్లే బిక్కేరు వాగు పైన చెక్ డాం, బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. అలాగే కొత్త పెల్లికి వెళ్లే దారిని, సీతారాం కుంట వైపు వెళ్లే దారి, చిర్రగూడూరు వైపు వెళ్లే దారులను మెటల్ రోడ్డుగా చేస్టా మని చెప్పారు. జానకిపురం వెళ్లే దారిని సిసి రోడ్డు సైడ్ డ్రైనేజీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. మంత్రి నలమాల ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇంతకు ముందే చేశామని చెప్పారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసి తిరుమలగిరి మండలంలోనే తాటిపాముల గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి అందరి సహకారంతో కృషి చేస్తానని చెప్పారు. తాటిపాముల గ్రామ ప్రజలు ఆశీర్వదించి డిసెంబర్ 11 న ఫుట్ బాల్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి సర్పంచ్ గెలిపించాలని వేడుకొన్నారు.

## జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మరికొండ గణేష్ ఎంపిక



**భువనగిరి,మేజర్,న్యూస్:** జిల్లా కేంద్రంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థి మరికొండ గణేష్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 13 నుండి 17 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగు 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పోటీలలో %ఝ% అండర్ 17 1500 మీ అథ్లెటిక్స్ లో పాల్గొననున్నారు. మంగళవారం శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం గణేష్ ను అభినందించి మేమేంటో అందజేసి శాలువాతో సన్మానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు.అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్ పర్యవేక్షణలో గణేష్ శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి మాజీ అధ్యక్షులు బండారి శ్రీనివాసరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** యువకుడిగా వస్తున్న ఆదరించండి అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి అని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రాఘవపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ధరావత్ చిరంజీవి గ్రామ ప్రజలతో అన్నారు. స్థానిక ఎలక్షన్ల నేపథ్యంలో రాఘవపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల సమక్షంలో సోమవారం తండాలో ఘనంగా ఊరేగింపుగా వెళుతూ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్అభ్యర్థి ధరావత్ చిరంజీవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, కాంగ్రెస్ పార్టీ పేదల కోసం అన్ని సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన యువ నాయకునిగా గ్రామ ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని, మీరంతా ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే మీకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని ప్రభుత్వము నుండి వచ్చే నిధులతో గ్రామంలో నెలకొన్న సమస్యలు అన్నింటిని పరిష్కారం చేసి మండలంలోనే ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుస్తెలతాడు దొంగలించిన గుర్తుతెలియని వ్యక్తులు



**త్రిపురారం మేజర్ న్యూస్:** త్రిపురారం మండలం మాటూరు గ్రామంలో పులి వెంకమ్మ వయసు 80 సం// మంగళవారం రాత్రి ఇంట్లో నిద్ర పోవుచుండగా అర్ధరాత్రి గుర్తుతెలియని యువకులు వెంకమ్మ మెడలో ఉన్న రెండున్నర తులాల పుస్తెలతాడు తీసుకువెళ్లారని కుటుంబ సభ్యులు తెలిపారు.

## మరోసారి సర్పంచ్‌గా అవకాశం కల్పించాలి



**తిరుమలగిరి, మేజర్ న్యూస్ :** తిరుమలగిరి మండలం కన్నారెడ్డి కుంట తండాలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శ్రీను నాయక్ భారీ ర్యాలీతో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 2019లో కేఆర్కేతండా కొత్త గ్రామపంచాయతీగాఏర్పడినప్పుడు బిఆర్ఎస్ తరఫున సర్పంచ్‌గా గెలిచి ఎన్నో అభివృద్ధి పనులు చేశాను. ఇంకా మిగిలిన సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తా. మరో మారు అవకాశం ఇస్తే గ్రామాన్ని మండలంలో ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని అని ప్రజలను అభ్యర్థించారు.

## పేదింటి బిడ్డను తొండ సర్పంచ్ గా గెలిపించండి



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పల్లెర్ల ధనలక్ష్మి సురేష్ భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి బిడ్డను నమ్మి ఒకసారి ఆశీర్వదించండి. సర్పంచ్‌గా గెలిపిస్తే అధికార పార్టీలతో సమన్వయం చేసి కావాల్సిన నిధులను తెచ్చి గ్రామ అభివృద్ధి చేస్తాను. గ్రామపంచాయతీలో ఫిర్యాదు పెట్టె ఏర్పాటు చేసి ప్రజలు నేరుగా సమస్యలు చెబితే వెంటనే పరిష్కారం తీసుకువస్తాను" అని ఓటర్లను కోరారు.

## గ్రామం శాశ్వత అభివృద్ధి నా లక్ష్యం



**మునుగోడు,మేజర్ న్యూస్:** గ్రామం శాశ్వత అభివృద్ధే నా లక్ష్యం అని కాశవారి గూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బొల్లం రమేష్ అన్నారు.మంగళవారం ఆయన గ్రామంలో తన ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గుర్తు కత్తెర గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.రమేష్ అన్న మా ఓటు నీకే అంటూ యువత నుండి మహిళల వరకు నినాదాలు చేస్తూ ఊరంతా కదలాడారు. ప్రచారంలో పాల్గొన్న గ్రామస్తులు సర్పంచ్ ఎన్నికల్లో రమేష్‌ను ఘన విజయంతో గెలిపంచుకుంటామని సంకల్పం వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య, రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు వంటి ప్రాథమిక అవసరాలకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రతి పేద కుటుంబం సంక్షేమ పథకాలను పొందేలా కృషి చేస్తానన్నారు.నాకు ఓటు వేసి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపే అవకాశం ఇవ్వండి కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక యువత, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పనులుపూర్తయినా..వినియోగంలోకి రాని బొమ్మకల్లు విద్యుత్ సబ్ స్టేషన్

## లో ఓల్టేజీ సమస్యతో సతమత మవుతున్న రైతులు ఎండిపోతున్న నారుమడులు.. పట్టించుకోని పాలకులు అధికారులు

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** దేవుడు వరమిచ్చిన పూజారి కనుకరించని చందంగా లోఓల్టేజీ సమస్యతోసతమతమవుతున్న రైతుల సమస్యలను పరిష్క రించి నాణ్యమైన విద్యుత్ నుఅందించా లనే ఏకైక లక్ష్యంతో నాటి మిర్యాల గూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కృషి ఫలితంగా గత కెసిఆర్ ప్రభుత్వం 2022- 23 హయాంలో రూ.3 కోట్ల 20 లక్షలు ఖర్చు చేసి మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామపంచాయతీ పరిధిలోని దేవతలబావిగూడెం లో 33/11 విద్యుత్ ఉపకేంద్రాన్ని మంజూరు చేయడమే కాకుండా అవసరమైన నిధులు కేటాయించి సకాలంలో పనుల పూర్తిచేసుకోవడం జరిగింది. సాధారణ ఎన్నికల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మారడంతో విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభించి రైతులకు విద్యుత్ ను అందించి లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ముందుకు రాకపోవడంతో ఈ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న లో ఓల్టేజ్ సమస్యను బొమ్మకల్ గ్రామపం చాయతీ తాజా మాజీ సర్పంచ్ మారుతి వెంకట్ రెడ్డి విద్యుత్ శాఖఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఎస్ ఈ విద్యుత్ ఉపకేంద్రం పనులను పరిశీలించి 5 ఎం ఎ పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించడం జరిగింది. అయినప్పటికీ విద్యుత్ ఉప కేంద్రంలో ఆపరేటర్ లేదనే కారణంతో సబ్ స్టేషన్ నుండి విద్యుత్ ను సరఫరాచేయ కుండా నిలిపివేశారు. దీనితో ప్రస్తుతం సుందర్ నగర్, పుచ్చకాయలగూడెం, బొమ్మకల్లు, ఫీడర్ చానల్ ల నుంచి ఆగామోత్కూర్, సల్కునూరు, సీత్యతండా, పాములపాడు, సబ్ స్టేషన్ ల



నుంచి విద్యుత్ సరఫరా జరుగుతున్నటువంటి బొమ్మకల్లు, దేవతలబావి గూడెం,బోటిమీది గూడెం, పుచ్చకాయలగూడెం, సిత్యతండా, సుందర్ నగర్, యాదవ్ నగర్, భీమనపల్లి, చర్లగూడెం, కల్వాలపాలెం, గ్రామాల పరిధిలోని రైతులకు విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.లోఓల్టేజీ సమస్యతో రైతులు రబి సీజన్ లోసాగుచేసేందుకు పోసినవరినారుమల్లుఎండిపోతున్నాయని తక్షణమే విద్యుత్ ఉపకేంద్రంలో ఆపరేటర్ ను నియమించి రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని రైతులు సబ్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా తాజా మాజీసర్పంచ్ మారుతి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఓవర్ లోడు కారణంగా ప్రస్తుతం 24 గంటలలో కనీసం 10 గంటలు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయడం లేదని ఆరోపించారు. దీంతో వ్యవసాయ విద్యుత్ బోరు బావుల సహాయంతో రైతులు పోసి న నారుమల్లుఎండిపోతున్నాయన్నారు. విద్యుత్ ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెటు కొని బొమ్మకల్ విద్యుత్ ఉపకేంద్రం నుండి విద్యుత్ ను సరఫరా చేసి లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించి రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందించాలని ఆయన కోరారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు



భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని పోచంపల్లి ఎస్సై భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారంభూధాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ క్రైమ్ మరియు ఆంటీ డ్రగ్స్ మొదలైన వాటిపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మొబైల్ ను చెడు వ్యసనాలకు ఉపయోగించకూడదని, ఆన్లైన్ లింక్స్ ఏవి కూడా ఓపెన్ చేయొద్దని, డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు బానిసలు అవ్వకుండా, మంచిగా చదువుకొని ప్రయోజకులు అవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి .సురేష్ రెడ్డి మాటాడుతూ విద్యార్థిని విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ వార్షిక పరీక్షలు సమీపిస్తున్న సందర్భంగా చదువుపై శ్రద్ధ వహించాలని ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జ్యోతి, తులసి, శివ శంకర్ గౌడ్, వెంకటరెడ్డి , రేణ ుకా దేవి, స్వాతి ,జేవీ రావు,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# కునూరు సాయికుమార్ గౌడ్ ప్రచారానికి ప్రజల బ్రహ్మరథం



రామన్నపేట, మేజర్ న్యూస్:యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కునూరు సాయికుమార్ గౌడ్ కి గ్రామంలోని ప్రజల నుండి అనూహ్యస్పందన లభిస్తుంది ప్రజలు ప్రచారంలో బ్రహ్మర్థం పడుతున్నారు ఏది ఏమైనా కునూరు సాయికుమార్ గౌడ్ ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని స్వచ్ఛందంగా మహిళలు పురుషులు గ్రామంలోని యువకులు ప్రచారంలో పాల్గొంటున్నారు, ఎలాంటి పదవులు లేకుండానే గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తన సొంత డబ్బుతో నిర్వహించాలని యువకుడైన ఉత్సాహవంతుడైన సాయి కుమార్ గౌడ్ సర్పంచి అయితే ఇంకా ఈ గ్రామాన్ని అభివృద్ధి చెందించుకోవచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు, వీరి వెంట సీనియర్ నాయకులు అంతటి పద్మ రమేష్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వెదిరె రామచంద్రారెడ్డి వర్ధంతి



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**భూదానోద్యమానికి నాంది పలికిన ప్రథమ భూధాత వెదిరె రామచంద్రారెడ్డి 40 వ వర్ధంతిని మంగళవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని టూరిజం పార్కులో వేదిరే రామ చంద్ర రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యక్షుడు పోతగళ్ళ దానయ్యఅధ్యక్షతనఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి గౌరవ అధ్యక్షులు పెద్దల చక్రపాణి,గౌరవ సలహాదారులు గునిగంటి మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఇబ్రహీంపట్నం అంజయ్య,ప్రధాన కార్యదర్శి కరగల్ల కుమార్, కోశాధికారి మోటే రాజు, రజక సంఘం అధ్యక్షుడు చేరాల చిన్న నరసింహ, గౌరవ సభ్యులు పెద్దల సుధాకర్,కుక్క స్వామి,మూట పురం రవి ,పాల్గొన్నారు.

# ఓటు వేసి గెలిపించండి.. గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్ :నన్ను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని పెద్దగూడెం గ్రామం బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ఫకీరు ఇందిరా సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. పదవి కోసం కాదు ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తినని అన్నారు. గతంలో సర్పంచ్ గా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి చేశానని, మరల ఒక్కసారి అవకాశం కల్పించి సర్పంచ్ గా గెలిపిస్తే జిల్లాలోనే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటానని, గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో ముందుకి తీసుకెళ్తానని అన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నే పద్మా రెడ్డి మరియు వార్డు సభ్యుల అభ్యర్థులు పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

# అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు..



**చింతపల్లి, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో నిర్వహిం చుకో వాలని,ఎలాంటి అలజడులు స ృష్టించినా కఠిన చర్యలు తప్పవని చింతపల్లి ఎస్ఐ ము త్యాల .రామ్మూర్తి హెచ్చరించారు. మం గళ వారం మండల పరిధిలోని చింతపల్లి కురుమ పెల్లి గ్రామాల లో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలలో ముంద ుస్తుగా ఎలాంటి గొడవలు జరగకుండా ఉండా లని కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల నియమావళిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఎలాంటి అల్లర్లు సృష్టించినా,ఎన్నికల నియమాలని ఉల్లం ఘించినా కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.అన్ని గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలని అన్నారు.

# బీఆర్ఎస్ ప్రచారానికి భారీ స్పందన



**బీబీనగర్, మేజర్ న్యూస్:** మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సుర్వి సరళ మురళీధర్ రెడ్డి గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో చేస్తున్న ప్రచారంలో గ్రామ ప్రజల నుండి భారీ స్పందన వస్తుందని అభ్యర్థి సుర్వి సరళ మురళీధర్ రెడ్డి అన్నారు.మంగళవారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనను గెలిపించిన వెంటనే గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించి రుద్రవెల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతారని వారు అన్నారు.ప్రతి ఒక్కరు ఆశీర్వదించి గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిపై అవగాహన సమావేశం



**త్రిపురారం, మేజర్ న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలో రైతు వేదిక నందు పోటీలో ఉండే సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఎన్నికల నియమావళి అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయ కుమారి పాల్గొన్న తాసిల్దార్ గాజుల ప్రమీల ఎంఈఓ రవి పోటీ చేసే సర్పంచులు,వార్డు నెంబర్లు పాల్గొన్నారు.